www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

గురువారం

09-04-2026

సంపుటి (Volume) : 2

సంచిక (Issue) 108

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 4

## అత్యంత పారదర్శకంగా రేషన్ షాపుల నిర్వహణ

- దామరచెరువులో షాపును తనిఖీ చేసిన కలెక్టర్ ప్రతిమ సింగ్



రామాయంపేట, ఏప్రిల్ 8 (సిరి న్యూస్) రామాయంపేటలో బుధవారం నాడు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ విస్తృతంగా పర్యటించారు. రామాయంపేట మండలంలోని దామరచెరువు గ్రామంలో ఉన్న చౌక ధరల రేషన్ షాపును ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లాలో రేషన్ షాపుల నిర్వహణ అత్యంత పారదర్శకంగా . నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.




# రెవిన్యూ డివిజన్ ఉన్నట్టా..లేనట్టా?

### రామాయంపేట డివిజన్ గురించి పట్టించుకోరా?


- అప్పట్లో కేవలం ఓట్ల కోసమే ప్రకటించారా ?
- ఉద్యమాలతో ఏర్పడ్డ డివిజన్ కు అధికారులేరి
- ఎమ్మెల్యే రోహిత్ రావు చొరవచూపితేనే ఫలితం



రామాయంపేటను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించి దశాబ్దం గడిచినా అతీగతీ లేకుండా పోయింది. పదేళ్ళు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ హయాంలో ఉవ్వెత్తున ఎగిసి పడిన ఉద్యమం వల్ల రామాయంపేటను డివిజన్ కేంద్రంగా ప్రకటించారు. కానీ ఇంతవరకు అధికారులను ఏర్పాటు చేయలేదు. అప్పట్లో బిఆర్ఎస్ ప్రభు త్వం ప్రజలను నమ్మించి మోసం చేసిందని, కేవలం ఓట్ల కోసమే డ్రామాలు చేశారని ప్రజలు విమర్శిస్తున్నారు. రెవెన్యూ డివిజన్ ఉద్యమంతోనే పరిచయమైన ప్రస్తుత ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చొరవ చూపితే రామాయంపేట డివిజన్ వెంటనే వస్తుందని పేట ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కేవలం ఓట్ల కోసం అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం రామాయంపేట డివిజన్ వచ్చిందని ప్రకటించి, అప్పటి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆధ్వర్యంలో పట్టణంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ ఏర్పాటు చేసి డివిజన్ సాధించామని గొప్పలు చెప్పిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ప్రభుత్వం మారడం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, స్థానిక ఎమ్మెల్యే కూడా మారడం జరిగింది. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం ఏడాది కాలం పాటు సాగిన సుదీర్ఘ పోరాటం ఫలితంగా సిద్ధించిన 'రెవెన్యూ డివిజన్' ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. కాగితాల మీద డివిజన్ ఏర్పాటైనా, క్షేత్రస్థాయిలో మాత్రం పాలన అడుగు ముందుకు పడకపోవడంపై స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసలు రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఉన్నట్టా.. లేనట్టా? అన్న సందేహం సామాన్య ప్రజలను వేధిస్తోంది.

రామాయంపేట, (సిరిన్యూస్)

3



## వాణిజ్య దుకాణాల విక్రయానికి వేలం పాట

- డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్ కాలనీల వద్ద వేలం పాట
- 15 నుండి 21 వరకు నిర్వహణ

2

## వెల్డింగ్ చేస్తుండగా.. పేలిన ట్యాంకర్

వెల్డింగ్ పని చేసే వ్యక్తి మృతి



2




# తెల్లాపూర్ అక్రమ షెడ్లపై కదిలిన అధికారులు!

4



- నోటీసులు ఇచ్చాం.. చర్యలు తీసుకుంటాం
- డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి

రామచంద్రపురం, ఏప్రిల్ 8, ( సిరి న్యూస్): తెల్లాపూర్ ప్రాంతంలో అక్రమంగా నిర్మితమవుతున్న షెడ్లపై సిరి పత్రికలో ప్రచురితమైన కథనాలకు జీఎచ్ఎంసి అధికారులు స్పందించారు. పటాన్‌చెరు సర్కిల్-46 డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి ఈ విషయంపై వివరణ ఇచ్చారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నట్లు గుర్తించిన నేపథ్యంలో సంబంధిత నిర్మాణాలకు ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. నోటీసులు ఇచ్చామని, త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ స్పష్టం చేశారు. ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులతో కలిసి స్థల పరిశీలన చేపడుతున్నట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన షెడ్లపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులను కూడా పరిగణనలోకి తీసుకుని పూర్తి నివేదిక అనంతరం తదుపరి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరిస్తామని జ్యోతి రెడ్డి తెలిపారు.

4

## వాణిజ్య దుకాణాల

# విక్రయానికి వేలం పాట

**రామచంద్రపురం, ఏప్రిల్ 8 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) చే నిర్మించబడిన డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్ కాలనీల వద్ద ఉన్న వాణిజ్య దుకాణాల విక్రయానికి బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్ అధికారులు ప్రకటించారు. ఈ వేలం ప్రక్రియను ఏప్రిల్ 15 నుండి ఏప్రిల్ 21 వరకు వివిధ ప్రదేశాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన అభ్యర్థులు నిర్దేశించిన డిపాజిట్ చెల్లించి పాల్గొనవచ్చని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని కర్దనూర్-I, ఈదులనాగులపల్లి, కొల్లూర్-I, కొల్లూర్-II, అమీన్‌పూర్-I, కిష్టారెడ్డిపేట్ ప్రాంతాల్లో ఉన్న వాణిజ్య దుకాణాలను వేలం ద్వారా విక్రయించనున్నారు. మొత్తం 372 వాణిజ్య దుకాణాలను వేలం ద్వారా కేటాయించనున్నట్లు అధికారులు వెల్లడించారు. వేలం ఉదయం 9.30 గంటల నుండి 11.00 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు రూ.40,000 డిపాజిట్ చెల్లించి పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

### సంప్రదించాల్సిన అధికారుల వివరాలు

ప్రాజెక్ట్ డైరెక్టర్ (హౌసింగ్), సంగారెడ్డి —

**6300362612, 7799712141**

- ఆర్‌డీవో, సంగారెడ్డి — **9652206816**
- తహసీల్దార్, పటాన్‌చెరు — **9849904290**
- తహసీల్దార్, అమీన్‌పూర్ — **9121109110**
- తహసీల్దార్, రామచంద్రపురం — **9849904291**
- ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత అధికారులను సంప్రదించి వేలంలో పాల్గొనాలని అధికారులు సూచించారు.






## వెల్డింగ్ చేస్తుండగా.. పేలిన ట్యాంక్

# వెల్డింగ్ పని చేసే వ్యక్తి మృతి

**మునిపల్లి, ఏప్రిల్ 8 (సిరి న్యూస్)** మునిపల్లి మండలం బుదేరా చౌరస్తాలో విషాదం చోటుచేసుకుంది. ఓ ట్యాంకర్‌కు వెల్డింగ్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు ట్యాంకర్ పేలిపోయి కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఎన్కేపల్లి గ్రామానికి చెందిన ఫరీద్ (32) కొంతకాలంగా బుదేరా చౌరస్తాలో వెల్డింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం ఉదయం ఒక ట్యాంకర్‌లో వెల్డింగ్ చేస్తుండగా అకస్మాత్తుగా ట్యాంకర్ గట్టి పేలుడు ధ్వనితో విరిగిపడింది. ఫరీద్ తీవ్రంగా గాయపడటంతో ముందు సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పేలుడు సమయంలో చుట్టుపక్కల భారీ శబ్దంతో ప్రజలు భయంతో పరుగులు తీశారు. ట్యాంకర్ భాగాలు చిందరవందరగా ఎగిరిపడ్డాయి. కాగా అదృష్టవశాత్తు ఇతరులకు ఎలాంటి ప్రాణ నష్టం జరలేదు. రోడ్డుపై వెళ్తున్న ఒక కారు, లారీ అద్దాలు ధ్వంసమైనట్టు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న మునిపల్లి ఎస్సై రాజేష్‌నాయక్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. స్థానికుల నుండి వివరాలు సేకరించి కేసు నమోదు చేసినట్లు, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.







# అత్యంత పారదర్శకంగా రేషన్ షాపుల నిర్వహణ

- దామరచెరువులో షాపును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ప్రతిమ సింగ్



**రామాయంపేట, ఏప్రిల్ 8 (సిరి న్యూస్)** రామాయంపేటలో బుధవారం నాడు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ విస్తృతంగా పర్యటించారు. రామాయంపేట మండలంలోని దామరచెరువు గ్రామంలో ఉన్న చౌక ధరల రేషన్ షాపును ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లాలో రేషన్ షాపుల నిర్వహణ అత్యంత పారదర్శకంగా . నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. రేషన్ షాపును పరిశీలించి స్టాక్ వివరాలు, లబ్ధిదారులకు మూడు నెలల రేషన్ సక్రమంగా అందుతుందా లేదా అనే విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన 999 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డులు కలిగిన రబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ పారదర్శకంగా జరుగుతుందని, ఎటు వంటి సమస్యలకు తావు లేకుండా పౌరసరఫరాల శాఖ అధికారులు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. ఈ పరిశీలనలో రామాయంపేట తాసిల్దార్ రజని, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**నర్సాపూర్ మార్చి 08 (సిరి న్యూస్)** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి మృతి చెందిన సంఘటన నర్సాపూర్ మండలం ఆవంచ గ్రామంలో జరిగింది వివరాల్లోకి వెళితే జగ్గంపేట సుధాకర్ 25 వయసు తన ఇంటి ముందు ఉన్న సంపులో నుండి నీటిని ట్యాంక్ లోకి మోటార్ ఆన్ చేయగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో పడిపోవడంతో ఇరుగుపొరుగు వారి సహాయంతో నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి సుధాకర్ మరణించారని అతనికి ఇద్దరు కుమార్తెలు ధను శ్రీ (4) భాగ్య శ్రీ (2) ఉన్నారు భార్య కల్పన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై రంజిత్ కుమార్ తెలిపారు.







# రెవిన్యూ డివిజన్ ఉన్నట్టా..లేనట్టా?

- అప్పట్లో కేవలం ఓట్ల కోసమే ప్రకటించారా ?
- ఉద్యమాలతో ఏర్పడ్డ డివిజన్ కు అధికారులేరి
- ఎమ్మెల్యే రోహిత్ రావు చొరవచూపితేనే ఫలితం

## రామాయంపేట డివిజన్ గురించి పట్టించుకోరా?




**రామాయంపేట, ఏప్రిల్ 8 (సిరిన్యూస్):** రామాయంపేటను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించి దశాబ్దం గడిచినా అతీగతీ లేకుండా పోయింది. పదేళ్ళు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ హయాంలో ఉవ్వెత్తున ఎగిసి పడిన ఉద్యమం వల్ల రామాయంపేటను డివిజన్ కేంద్రంగా ప్రకటించారు. కానీ ఇంతవరకు అధికారులను ఏర్పాటు చేయలేదు. అప్పట్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేసిందని, కేవలం ఓట్ల కోసమే డ్రామాలు చేశారని ప్రజలు విమర్శిస్తున్నారు. రెవెన్యూ డివిజన్ ఉద్యమంతోనే పరిచయమైన ప్రస్తుత ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చొరవ చూపితే రామాయంపేట డివిజన్ వెంటనే వస్తుందని పేట ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కేవలం ఓట్ల కోసం అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం రామాయంపేట డివిజన్ వచ్చిందని ప్రకటించి, అప్పటి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆధ్వర్యంలో పట్టణంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ ఏర్పాటు చేసి డివిజన్ సాధించామని గొప్పలు చెప్పిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ప్రభుత్వం మారడం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, స్థానిక ఎమ్మెల్యే కూడా మారడం జరిగింది. దీంతో డివిజన్ అంశం కనుమరుగయింది. రెవిన్యూ డివిజన్ విషయం మాత్రం పట్టణ ప్రజలు మరువలేక పోతున్నారు. అప్పట్లో తాలూకాగా, ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అందించిన నియోజకవర్గంగా ఓ వెలుగు వెలిగిన రామాయంపేట నియోజకవర్గం రద్దయి, తన ప్రాబల్యాన్ని కోల్పోయింది. రెవెన్యూ డివిజన్ ఏర్పాటయితే అభివృద్ధి చెందుతుందనేది స్థానిక ప్రజల కల. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం ఏడాది కాలం పాటు సాగిన సుదీర్ఘ పోరాటం ఫలితంగా సిద్ధించిన 'రెవెన్యూ డివిజన్' ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. కాగితాల మీద డివిజన్ ఏర్పాటైనా, క్షేత్రస్థాయిలో మాత్రం పాలన అడుగు ముందుకు పడకపోవడంపై స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసలు రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఉన్నట్టా.. లేనట్టా? అన్న సందేహం సామాన్య ప్రజలను వేధిస్తోంది.

### ఉద్యమాలతో ఏర్పడ డివిజన్ నామమాత్రమేనా

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రామాయంపేటను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని అన్ని వర్గాల ప్రజలు ఏకమై ఉద్యమించారు. అప్పటి ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి చొరవతో ప్రభుత్వం డివిజన్ ప్రకటిస్తూ నిర్ణయం తీసుకుంది. పట్టణంలోని పాత ఎస్టీ హాస్టల్ భవనంలో రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేశారు. కానీ, ప్రారంభోత్సవం తప్ప, అక్కడ ఆశించిన స్థాయిలో పాలన సాగలేదు. ఒక అటెండర్‌ను మినహాయించి, ఆర్డీఓ సహా ఇతర కీలక అధికారుల నియామకం జరగలేదు. ఆ తర్వాత జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవ్వడం, రెవెన్యూ డివిజన్ ప్రకటించిన పద్మాదేవేందర్ రెడ్డి గెలవకపోవడంతో.. రామాయంపేట రెవెన్యూ డివిజన్ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది.

### డివిజన్ ఉద్యమంతోనే పరిచయమైన రోహిత్ రావు

రాష్ట్రంలో ప్రభుత్వం మారింది, స్థానిక ఎమ్మెల్యేగా మైనంపల్లి రోహిత్ రావు గెలుపొందారు. విచిత్రమేమిటంటే, ఎమ్మెల్యే రోహిత్ రావు రామాయంపేట ప్రజలకు రెవెన్యూ డివిజన్ సాధన ఉద్యమంతోనే పరిచయమయ్యారు. నాడు ఉద్యమానికి పూర్తి మద్దతు తెలిపారు. నేడు అధికార పార్టీలో ఉన్నప్పటికీ డివిజన్ కార్యకలాపాలు ముందుకు సాగకపోవడం లేదు. గతంలో ఉన్న ఆ ఒక్క అటెండర్ కూడా ఇప్పుడు కనిపించడం లేదు. కార్యాలయం బయట ఉన్న బోర్డు మాత్రమే అటుగా వెళ్లేవారిని వెక్కిరిస్తున్నట్లుగా కనిపిస్తోంది.



### ఎమ్మెల్యే చొరవ చూపితే సాధ్యమే.

మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు చొరవ చూపితే రామాయంపేట రెవెన్యూ డివిజన్ తక్షణం వస్తుందని ఇక్కడ మెజార్టీ ప్రజలు భావిస్తున్నారు. డివిజన్ విషయంలో బీఆర్ఎస్ పార్టీ మోసం చేసిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గతంలో మాదిరిగా పొరపాటు చేయకుండా డివిజన్ వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని ప్రజలు కోరుతున్నారు. కాగా ఇటీవల జరిగిన మున్సిపాలిటీ జనరల్ బాడీ మీటింగ్‌లో కూడా, పూర్తిస్థాయి రెవెన్యూ డివిజన్ కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే రోహిత్ రావు హామీ ఇచ్చారు. కానీ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టి రెండున్నర ఏళ్లు గడుస్తున్నా, ప్రభుత్వ పెద్దలను ఒప్పించి, అధికారుల నియామకం చేపట్టడంలో జాప్యం ఎందుకనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రామాయంపేట ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరాలంటే ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి వెంటనే ఆర్డీఓతో పాటు పూర్తి సిబ్బందిని నియమించేలా చూడాలని, కార్యాలయాన్ని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. మరి పాలకులు ఇప్పటికైనా స్పందిస్తారో లేదో వేచి చూడాలి.




సిరి ఎఫెక్ట్

# తెల్లాపూర్ అక్రమ షెడ్లపై కదిలిన అధికారులు!

- నోటీసులు ఇచ్చాం.. చర్యలు తీసుకుంటాం
- డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి

రామచంద్రపురం, ఏప్రిల్ 8, ( సిరి న్యూస్): తెల్లాపూర్ ప్రాంతంలో అక్రమంగా నిర్మితమవుతున్న షెడ్లపై సిరి పత్రికలో ప్రచురితమైన కథనాలకు జీఎచ్ఎంసి అధికారులు స్పందించారు. పటాన్‌చెరు సర్కిల్-46 డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి ఈ విషయంపై వివరణ ఇచ్చారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నట్లు గుర్తించిన నేపథ్యంలో సంబంధిత నిర్మాణాలకు ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. నోటీసులు ఇచ్చామని, త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ స్పష్టం చేశారు. ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులతో కలిసి స్థల పరిశీలన చేపడుతున్నట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన షెడ్లపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులను కూడా పరిగణనలోకి తీసుకుని పూర్తి నివేదిక అనంతరం తదుపరి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరిస్తామని జ్యోతి రెడ్డి తెలిపారు.













